
# ఆద్రిత

వ్యవసాయ పత్రిక

( టీ మీడియా అనుబంధం )

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక



హైదరాబాద్, తెలంగాణ | శుక్రవారం | 17 జూలై 2026 | సంపుటి: 01 | సంచిక: 101 | వెల: రూ. 5/-


# వర్షాలు లేక అన్నదాతల అగచాట్లు

## వరుణుడు కరుణించాలని ప్రత్యేక పూజలు



ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు పర్పడ్డాయి. ఖరీఫ్ సీజన్ ప్రాదంభమై రెండు నెలలు గడుస్తున్నా సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు సాగు చేయాల్సి ఉండగా వరుణుడు కరుణించట్లేదు. చేరువులు, కుంటల్లో నీరు అడుగంటి పొలాలు వెలవెలబోతున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు ల్పైవో ల్లోవర్షాలుకురవాలని అన్నదాతలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.



### కప్పితల్లి ఆట ఆడుతూ పూజలు

ఎల్‌నినో ప్రభావం అన్నదాతలకు శాపంగా మారుతోంది. ఇప్పటిముంథైనా వర్షాలు కురవాలంటూ వరుణ దేవుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్నారు. హనుమకోండ జల్లా వరాణాలలో వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలు సాగు చేస్తారు. సకాలంలో వర్షాలు కురుస్తాయని భావించిన అన్నదాః విత్తనాలు వేసుకోని వరుణుడి రాక కోసం దీంగనం ఖ ఎదురు చూమన్నారు. పరిస్థితి ఇదేలా కొనసాగతే, తమ రేకల్ర కష్టం వృథా అవుతుందని వాపోతున్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో

# అడుగంటుతున్న జలాశయాలు



ఎల్‌నినో ప్రభావం తీవ్రంగానే కనిపిస్తోంది. వర్షాలు లేక కృష్ణా, గోదావరి నదుల్లో వరధనీరు పారడంలేదు. జలాశయాల్లో నీటి నిల్వలు అందోళనకర స్థాయికి చేరుకుంటున్నాయి. జలాశయాల్లో ప్రస్తుత నీటి నిల్వ శాతం పూర్తి సామర్థ్యంలో మూదో వంతు కూడా లేదు. గోదావరి బేసిన్ రిజర్వాయర్లలోనూ పరిస్థితి తీవ్రంగానే ఉంది. ఎగువ నుంది కొన్నటి పాటు వచ్చిన వరదనీరు క్రమంగా తగ్గుతూ వస్తోంది. భారీ వర్షాలు పడి ప్రవాహాలు వస్తే తప్ప పరిస్థితులు మెరుగుపడే అవకాతం కనిపించుడం లేదు.

### గోదావరి, కృష్ణా నదుల్లో పడపోయిన నీటి శాతం

గోదావరి బేసిన్ పరిధిలో 57 జలాశయాలు ఉండగా వాటి పు ాామర్థ్యం 418.33 టీఎంసీలు. ప్రస్వదు వాటలో కేవలం 94.72 టీఎంసీలు నీరు మాత్రమే నిల్వ ఉంది. గతేదాది ఇదే సమయాలో 108 టీఎంసీలు నీరు ఉండగా, ప్రస్తుచం అంతకంటే తక్కువ నీరు నిల్వ ఉంది. గత పదేళ్ల సగటు 151.62 టీఎంసీలతో పోలిస్తే పరిస్థితి మరింత అందోళనకరంగా మారింది.

ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వ వివరాలు (టీఎంసీలు)

| వివరం | పూర్తి సామర్థ్యం | ప్రస్తుత నిల్వ | గతేదాది ఇదే సమయం | పదేళ్ల సగటు |
|---|---|---|---|---|
| గోదావరి బేసిన్ | 418.33 | 94.72 | 108.00 | 151.62 |
| కృష్ణా బేసిన్ | 811.45 | 196.85 | 243.10 | 312.44 |

- మేడిగడ్డ వద్ద ఇన్‌ల్లో 16,000 క్యూసెక్కులకు పడిపోయింది.
- సమ్మక్క బ్యారేజ్ వద్ద 27,000 క్యూసెక్కులు
- సీతమ్మసాగర్ వద్ద 29,000 క్యూసెక్కులు ప్రవాహం మాత్రమే.

# రికార్డు స్థాయికి కోడిగుడ్డు ధరలు

## ఫారంలో రూ.6.95 పైసలు - బహిరంగ మార్కెట్ లో రూ.8.50 పైసలకు పైనే





ఉమ్మడి తూర్పుగోదావరి జల్లాల్లో కోడిగుడ్డు ధరలు రికార్డు స్థాయికి చేరాయి. కోళ్ల ఫారాల వద్ద గుడ్డు ధర రూ.6.95కు చేరడంతో గత ఏదాది డిసెంబరు 23న నమోదైన గరిష్ఠ ధరతో సమానమైంది. బహిరంగ మార్కెటల్లో ఒక్కో గుడ్డు రూ.8.50కుపైగా విక్రయిస్తుండటంతో వినియోగదారుల్లాపై అదనపు భారం పడుతోంది. గత ఏదాది ఇదే రోజన పారం వద్ద గుడ్డు ధర రూ.4.90 మాత్రమే ఉండగా, ప్రస్తుతం భారీగా పెరగడం గనునార్థం.

**ధరల పెరుగుదలకు కారణాలు**

- ఎండల తీవ్రత
- కోళ్ల మరణాలు
- ఉత్పత్తి తగ్గుదల
- రవాణా ఖర్చులు పెరగడం
- మేత, ఔషధాల ధరల పెరుగుదల

